క్లుప్తంగా

ప్రైవేట్ టీచర్‌కు పాన్ ఇండియా అవార్డు



అవార్డు అందుకుంటున్న వాసు

సూర్యాపేటటౌన్ : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రైవేట్ టీచర్లకు, లెక్చరర్లకు అందజేసిన పాన్ ఇండియా ఐకాన్ అవార్డును జిల్లా కేంద్రానికి చెందిన ప్రైవేట్ టీచర్ వాసు అందుకున్నారు. జిల్లా కేంద్రంలో విద్యాభారతి స్కూల్‌లో సోషల్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న వాసు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఆదివారం గుంటూరులో ఎమ్మెల్సీ లక్ష్మణ్‌రావు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి



మాట్లాడుతున్న సీఐ రఘువీర్‌రెడ్డి

తిరుమలగిరి (తుంగతుర్తి) : వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తులు ప్రశాంతంగా జరుపుకోవాలని నాగారం సీఐ రఘువీర్‌రెడ్డి కోరారు. ఆదివారం మండల కేంద్రంలో మండలంలోని వివిధ గ్రామాల ఉత్సవ కమిటీ నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలలో ఆయన మాట్లాడారు. నిమజ్జనం రోజున డీజేలు పెట్టొదని సూచించారు. రాత్రి 10గంటల తరువాత మైక్‌లు బంద్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ సురేష్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దుచేయాలి



సుధీర్‌రెడ్డి



చంద్రశేఖర్

తుంగతుర్తి : సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్షుడు గుజ్జ భాస్కర్ అధ్యక్షతన జరిగిన సంఘం మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం 2024–26 విద్యా సంవత్సరానికి మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష, కార్యదర్శులుగా పాటి సుధీర్‌రెడ్డి, పోతరాజు చంద్రశేఖర్ ఎన్నికయ్యారు. అలాగే అసోసియేట్ ప్రెసిడెంట్‌గా బాణాల సంతోష్‌కుమార్, కార్యదర్శిగా ధరావత్ రఘుపతి, మహిళా ఉపాధ్యక్షురాలుగా బలుగూరి ఎలిజబెత్, మహిళా కార్యదర్శిగా మిరియాల శ్రీదేవి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం మాసపత్రిక సంపాదక కార్యవర్గ సభ్యుడు తంగెళ్ల జితేందర్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జి.రాజన్న, చంద్రశేఖర్, వేణుగోపాలకృష్ణ, శివశంకర్, గోసుల వెంకన్న, దయాకర్, ఎల్లయ్య, శ్రీరాములు, ఉపేందర్, వెంకటరమణ, వెంకన్న ఉన్నారు.

ఆన్‌లైన్ మహాసభను విజయవంతం చేయాలి

నూతనకల్ : కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు మావో 48వ వర్ధంతిని పురస్కరించుకొని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం మండల కేంద్రంలో నిర్వహించే ఆన్‌లైన్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. ఆన్‌లైన్ బహిరంగ సభలో విద్యార్థులు, మేధావులు పాల్గొనాలని కోరారు.

క్షయను సకాలంలో గుర్తిస్తే నయం చేయొచ్చు

అర్వపల్లి : క్షయవ్యాధిని సకాలంలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయొచ్చని మండల సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అడివెంలలో క్షయవ్యాధి నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ లలిత, ఎంఎల్‌హెచ్‌పీ జి.వాణి, కిరణ్, హెల్త్‌అసిస్టెంట్ వై.దుర్గమ్మ, ఆశాకార్యకర్తలు టి.స్రవంతి, ఎ.పుష్ప పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

పెన్‌పహాడ్ : మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన అంకిరెడ్డి మల్లేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం మృతుడి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన బైరెడ్డి గంగారెడ్డి, భద్రారెడ్డి, వేమారెడ్డి సోదరులు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.

రైతాంగాన్ని ఆదుకోవాలి

నాగారం : రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో జరిగిన పార్టీ గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. నష్టపోయిన పంటలను తక్షణమే అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి రైతాంగానికి వరికి ఎకరానికి రూ.40వేలు, పత్తికి ఎకరానికి రూ.30వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

వాడవాడలా కొలువుదీరిన గణనాథులు

సూర్యాపేటటౌన్ : విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం, ఆదివారం జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జగదీష్‌రెడ్డి మాట్లాడారు. ప్రజలు అష్టైశ్వర్యాలు సుఖసంతోషాలతో తులతూగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

సూర్యాపేట : పట్టణంలోని విద్యానగర్ చౌరస్తా 45వ వార్డులో శనివారం గ్రీన్‌క్లబ్ సూర్యాపేట ప్రజా సంబంధాల అధికారి గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో గ్రీన్‌క్లబ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, అధ్యక్షుడు ముప్పారపు నరేందర్ మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతిఒక్కరూ తమ ఇంట్లో మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేయాలన్నారు. విద్యానగర్‌లో వార్డు కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్ ఆధ్వర్యంలో విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సెక్రటరీ తోట కిరణ్, ట్రెజరర్ ఉప్పల శ్రవణ్, ముప్పారపు నాగేశ్వరరావు, తల్లాడ రామచంద్రయ్య, బెజగం ఫణి, గుడుగుంట్ల విద్యాసాగర్, మంచాల శ్రీనివాస్, దయాకర్‌రావు, వంగవీటి రమేష్, మిట్టపల్లి రమేష్, బంధు శ్రీధర్, తల్లాడ శేషగిరిరావు, కూర శ్రీనివాసరావు, కుక్కడపు భిక్షం, అనిల్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

29వ వార్డులో..

పట్టణంలోని 29వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బొడ్డు సాయికృష్ణగౌడ్ శనివారం గణేష్ విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గుంజ నాగరాజు, తాళ్లపెల్లి అశోక్, నర్సింగ్ కిరణ్, సాగరండ్ల శంకర్, శ్రవణ్, శశి, మహేష్, శ్రీమన్, పవన్, వార్డుల్లోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వినాయకుడిని భక్తిశ్రద్ధలతో పూజించాలి

వినాయకుడిని భక్తిశ్రద్ధలతో పూజించాలని మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం వద్ద ఆయన ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ సత్యారావు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్‌లు ఎండీ గౌసుద్దీన్, ఎస్‌ఎస్‌ఆర్ ప్రసాద్, ఇండ్ల మనోజ్, యేనేపల్లి యాదగిరి, చెరుకు వేణు, నర్సింగ్ హరీష్, నాగరాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అందరికీ అన్ని విఘ్నాలు తొలగాలి

ప్రజలందరికీ అన్ని విఘ్నాలు తొలగి సుఖశాంతులతో జీవించాలని సూర్యాపేట విద్యుత్ శాఖ స్టోర్స్ ఏడీఈ కట్కూరి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణంలోని విద్యుత్ శాఖ స్టోర్స్ కార్యాలయంలో ప్రతిష్ఠించిన మట్టి వినాయక విగ్రహం వద్ద ఆదివారం ఆయన పూజలు నిర్వహించారు. ప్రజలందరూ మట్టి గణపతినే పూజించి పర్యావరణాన్ని కూడా కాపాడాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఏఈ శ్రీనివాస్, వై.శ్రీనివాసరెడ్డి, ఇతర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సూర్యాపేట టౌన్ : పూజలు చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి



తుంగతుర్తిలో వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న భక్తులు

ఘనంగా వినాయక చవితి వేడుకలు

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను ఆదివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ వీరన్ననాయక్, తండు మల్లయ్య, పనస వెంకన్న, కొండ వెంకన్న, పనస యల్లయ్య, తండు సైదులు, యల్కపల్లి వెంకన్న, వీరబోయిన సైదులు, యల్కపల్లి భిక్షం, జంపాల వెంకన్న, ఇ.శ్రీధర్, పబ్బు జానయ్య, శ్రీధర్ పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో వినాయక చవితి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో భక్తులు మండపాలలో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

అర్వపల్లి : గణేష్ నవరాత్రోత్సవాల సందర్భంగా మండల వ్యాప్తంగా ప్రతిష్ఠించిన గణనాథుల విగ్రహాలకు భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. ఆదివారం రెండోరోజు గణనాథుల మండపాల వద్ద నిర్వాహకులు పూజలు చేసి భక్తులకు ప్రసాదం పంచారు. ఆయా కార్యక్రమాలలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్‌రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రమేష్, మాజీ ఉపసర్పంచ్ పులిచర్ల ప్రభాకర్, నల్లగుంట్ల శ్రీనివాస్, మనోహర్, అశ్విన్, సంపత్, వినయ్, మహేష్, సాయి, రాము, వరుణ్, గణేష్, శ్రీకాంత్, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటీతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శని, ఆదివారాలలో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సూర్యాపేట రూరల్ : గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా శనివారం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించారు. అనంతరం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలను శనివారం, ఆదివారం ఘనంగా నిర్వహించారు. గణనాథులను డప్పుచప్పుళ్ల మేళవాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా ఊరేగించి ఆయా మండపాల్లో ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శనివారం గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నాగారం : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను ప్రజలు శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు కాశీ వెంకటేశ్వర్లు, శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్ సభ్యులు, పాముకుంట్ల ప్రవీణ్, గంట నవీన్, కత్తుల సందీప్, గణేష్, మహేష్, సందీప్, వీరేష్, శివకృష్ణ పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను భక్తులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆత్మకూర్ (ఎస్) : మండల వ్యాప్తంగా వినాయక చవితి వేడుకలను శని, ఆదివారాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లోనూ వాడవాడలా ఉత్సవ కమిటీలు వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించి పూజలు చేశారు.



ఆత్మకూర్(ఎస్)లో పూజలు చేస్తున్న స్థానికులు



సూర్యాపేట : విగ్రహ దాత సాయికృష్ణగౌడ్‌ను సన్మానిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు



సూర్యాపేట : విద్యుత్ స్టోర్స్ కార్యాలయంలో..



సూర్యాపేట : మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న గండూరి కృపాకర్



తిరుమలగిరిలో పూజలు చేస్తున్న భక్తులు



చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో ..



మద్దిరాల : కుక్కడంలో పూజలు..



నాగారంలో పూజలు చేస్తున్న భక్తులు



అర్వపల్లి : తుంగతుర్తి రోడ్డులో ..



నూతనకల్ : పూజలు నిర్వహిస్తున్న భక్తులు



సూర్యాపేట రూరల్ : కాసరబాదలో..



పెన్‌పహాడ్ : అనాజిపురంలో..

కాల్వకు పడిన గండ్ల పరిశీలన



మహ్మదాపురం వద్ద కాల్వకు పడిన గండిని పరిశీలిస్తున్న నీటి పారుదల శాఖ డీఈ

పెన్‌పహాడ్ : మండలంలో కురుస్తున్న వర్షానికి మహ్మదాపురం, ధర్మాపురం గ్రామాల శివారుల్లోని ఎస్సారెస్పీ 71డీబీఎం కాల్వకు రెండు చోట్ల కోతకు గురై గండ్లు పడ్డాయి. అదే విధంగా చీదెళ్ల గ్రామంలోని పెద్ద చెరువుకు వెళ్లే ఎస్సారెస్పీ ఫీడర్ ఛానల్ కాల్వ వర్షపు నీటి ఉధృతికి తెగిపోయింది. దీంతో ఆదివారం కాల్వలను నీటి పారుదల శాఖ డీఈ రమేష్, ఐబీ ఏఈ లింగయ్య కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గండ్లకు త్వరలో మరమ్మతులు చేపడతామని తెలిపారు. వారి వెంట రైతులు ఉన్నారు.

మండలంలో మోస్తరు వర్షం



కాసరబాదలో ప్రవహిస్తున్న వాగు

సూర్యాపేట రూరల్ : మండలంలో మోస్తరుగా కురుస్తున్న వర్షాలకు మండల వ్యాప్తంగా ఉన్న చెరువులు, కుంటలు నిండి అలుగులుపోస్తున్నాయి. వర్షానికి పంట పొలాలు, మెట్ట పంటలలో నీరు చేరాయి. వర్షం కారణంగా కుసుమవారిగూడెం వద్ద ఉన్న వాగు పొంగి పొర్లడంతో భీమారం–మిర్యాలగూడెం రాకపోకలకు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. కాసరబాద వాగు వస్తుండటంతో గ్రామంలోని ప్రజలు సూర్యాపేటకు వచ్చేందుకు కొంతమేర ఇబ్బందులు పడుతున్నారు.

పాఠశాల అభివృద్ధిపై పూర్వ విద్యార్థుల తీర్మానం



సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధికి కృషిచేయాలని ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు తీర్మానించారు. ఆదివారం స్థానికంగా పాఠశాలలో వివిధ బ్యాచ్‌లకు చెందిన పూర్వ విద్యార్థులు కలుసుకుని అసోసియేషన్‌ను ఏర్పాటు చేసి దాని ద్వారా పాఠశాలను అభివృద్ధి చేయాలని తీర్మానంలో నిర్ణయించారు. ముందుగా అసోసియేషన్ ఆధ్వర్యంలో పాఠశాల గదులకు రంగులు వేయించి, మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. పాఠశాలకు పూర్వ వైభవం వచ్చేలా కృషిచేయాలని నిర్ణయించారు. సమావేశంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

వర్షాలతో నష్టపోయిన వారికి అండగా ప్రభుత్వం

మద్దిరాల : వర్షాల వల్ల నష్టపోయిన ప్రతిఒక్కరికి ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలుమల్లు యాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు దగ్గల మల్లయ్య నూతనంగా కట్టిన ఇంటి ప్రహరీ ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా కూలిపోవడంతో కార్యకర్తలతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట పచ్చిపాల వెంకన్నసుమతీ, బొబ్బిలి వెంకన్న, పాక అమృత మల్లు, అంజయ్య, శ్యాంరెడ్డి, రమేష్ ఉన్నారు.

ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయాలని వినతి



టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న హసేన్ తదితరులు

సూర్యాపేట : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తల్లమల్ల హసేన్ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు 15శాతం నుంచి 18శాతం, ఎస్టీ రిజర్వేషన్లు 6నుంచి 12శాతం వరకు పెంచాలన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అభయ హస్తం ప్రతి నిరుపేద దళితులకు రూ.15లక్షలు ఆర్థికసాయం అందజేయాలన్నారు. ఆయనవెంట మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి మంచాల వెంకటస్వామి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల నాగరాజు, జ్యోతిరావు, బొల్లు సత్యనారాయణ, వినయ్‌కుమార్, న్యాయవాది కట్ట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ ఇవ్వడం హర్షణీయం

మద్దిరాల : తెలంగాణ పీసీసీ అధ్యక్ష పదవి మహేష్‌కుమార్‌గౌడ్‌కు ఇవ్వడం హర్షణీయమని కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు మద్దెల రాములుగౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కుక్కడం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధిష్ఠానం బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేష్ కుమార్‌గౌడ్‌కు పీసీసీ పదవి ఇచ్చి పార్టీలో ప్రతి ఒక్కరిని అవకాశం వస్తుందని మరోసారి నిరూపించిందన్నారు. సమావేశంలో వెంకటవెల్లి వెంకటయ్య, వెంకన్న, నాగయ్య, వీరస్వామి, కాశీం, సతీష్, రమేష్, నర్సయ్య నరేష్, వేణు తదితరులు ఉన్నారు.

బడుగు బలహీన వర్గానికి చెందిన బీసీ నేత మహేష్‌కుమార్‌గౌడ్‌కు పీసీసీ పదవి ఇవ్వడం హర్షణీయమని గౌడ సంఘం మండల అధ్యక్షుడు కన్న వీరన్నగౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో గౌడ సంఘం మండల ఉపాధ్యక్షుడు మోడెం వెంకన్న నరేష్ పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నాగారం : రాబోయే మూడు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎంపీడీఓ ధార శ్రీనివాస్ సూచించారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటికి రావొద్దన్నారు. గణేష్ మండపాలు వద్ద డీజేలు పెట్టవద్దని, మంటపాల వద్ద యువత అప్రమత్తంగా ఉండాలని, వర్షాలతో షార్ట్‌సర్క్యూట్ జరిగే అవకాశం ఉందన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండవద్దని సూచించారు. చెరువులు, కుంటలు నిండుగా పొంగి పొర్లుతున్నందున జాలర్లు చేపల వేటకు వెళ్లవద్దన్నారు. విద్యుత్ స్తంభాలు, ఇంటి గోడలు తడిగా ఉన్నందున విద్యుత్ షాక్ గురయ్యే ప్రమాదం ఉందని జాగ్రత్తగా ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో గ్రామ కార్యదర్శులకు సమాచారం అందించాలన్నారు. ఆయన వెంట సూపరింటెండెంట్ ముత్తయ్య, సిబ్బంది తదితరులు ఉన్నారు.

సూర్యక్షేత్రంలో పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలోని తిమ్మాపురంలో గల అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో ఆదివారం ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. అనంతరం యజ్ఞశాలలో మహాసౌరహోమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం ఆదిత్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు, సౌర ఆరాధకులు జనార్దన్‌స్వామి, నరేష్, ఇంద్రారెడ్డి, అర్చకులు వికాస్‌పాండే, శ్రీరాం పాండే, అంకిత్‌పాండే, భక్తులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీనర్సింహస్వామి కల్యాణం



కల్యాణం జరిపిస్తున్న వేదపండితులు

చివ్వెంల : స్వాతి నక్షత్రం సందర్భంగా మండల పరిధిలోని ఉండ్రుగొండ గ్రామశివారులోని గిరిదుర్గంలో వెలిసిన శ్రీలక్ష్మీనర్సింహస్వామి కల్యాణాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి నీట మునిగిన పంట పొలాలు



చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలో పంట పొలాలపై ప్రవహిస్తున్న వరదనీరు



అర్వపల్లి : కోడూరు వద్ద రోడ్డుపై ప్రవహిస్తున్న వరద ఉధృతి

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంట పొలాలు నీట మునిగాయి. మండల కేంద్రం నుంచి వాల్యతండాకు వెళ్లే రహదారిపై వరదనీరు ప్రవహిస్తుంది. అదే విధంగా పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

వరద ఉధృతితో రాకపోకలకు అంతరాయం

అర్వపల్లి : భారీ వర్షాల కారణంగా మండల పరిధిలోని తిమ్మాపురం–సంగెం రహదారిపై కోడూరు వద్ద లోలెవల్ బ్రిడ్జిపై వరద ఉధృతి కొనసాగుతుంది. వారం రోజులుగా వాగుపై వరద ప్రవహిస్తుండడంతో ఈ రహదారిపై ప్రయాణించే మూడు మండలాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కోడూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ట్రాక్టర్‌ను ఏర్పాటు చేసి ప్రయాణికులను వాగు దాటిస్తున్నా ద్విచక్రవాహనదారులు వెళ్లలేక పోతున్నారు. హైలెవల్ బ్రిడ్జిని నిర్మించే వరకు కష్టాలు ఇంతేనని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిది

నూతనకల్ : సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని లయన్స్ క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ గండూరి కృపాకర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సమత పారామెడికల్ కళాశాల ఆవరణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తరగతి గదుల్లోని విద్యార్థులకు ఉన్నత లక్ష్యాలతో కూడిన విద్యను అందించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే చరిత్ర ఉపాధ్యాయులదేనని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చైర్మన్ ఎలేటి నారాయణరెడ్డి, గుడిపూడి వెంకటేశ్వర్‌రావు, నూకల వెంకట్‌రెడ్డి, బంధు కృష్ణయ్య, నాగం సుధీర్‌రెడ్డి, షేక్ నాగుల్‌మీరా, సాబాది వెంకట్‌రెడ్డి, భయ్యా రవి, కోనం గంగరాజు, రాగి బ్రహ్మచారి, వీరన్న, విజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు